




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 150 | కర్నూలు | గురువారం జూన్ 26, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

### ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జూన్25((శ్రీచక్ర) : దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం.. రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

### కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2నుంచి ఇంటింటికీ తీసుకెళ్లండి
### కూటమిలో మనది పెద్దన్న పాత్ర... సమన్వయంతో ముందుకు సాగాలి
### ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేయండి
### మచిలీపట్నం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



మచిలీపట్నం(శ్రీచక్ర) :ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నేను ప్రతిరోజు 5గురు ప్రజలు, 5గురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం, కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి, పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదు, తప్పనిసరి వారి సేవలను గుర్తిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ ? 6, బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టిడిపి, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే మన పార్టీ విధానం. అధికారంలోకి వచ్చాక కేడర్ ను మరువకుండా చంద్రబాబు గారు, నేను ప్రతిజిల్లాకు వెళ్లినపుడల్లా కార్యకర్తలను కలుస్తున్నాం. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబు గారితో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చు,తప్పులున్నపుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటాం అని లోకేష్ అన్నారు.జులై 2వతేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాబు సూపర్ ? 6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒక్క జిఓ తో రూ.8,745 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా నిర్ణీత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం. పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించడం ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం.అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్త 11కి పడిపోయింది.

## స్వతంత్ర్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

### అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం
### జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,జూన్25(శ్రీచక్ర) : 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నమని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యారని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు చేసిన త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుం దామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమ్జ్గ÷న్సీ) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారని గుర్తు చేశారు.

## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది: హోం మంత్రి అనిత

అమరావతి:(శ్రీచక్ర) వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని



తెలిపారు హోం మంత్రి అనిత.ప్రాణా లు తీస్తుంటే ఊరుకోవాలా..పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకా సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రానీడ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు హోం మంత్రి అనిత.విధ్వంసాలను రెచ్చగొడుతున్నారు...ఎమర్జెన్సీ విధించిన రోజునే జగన్ ప్రజావేదిక కూల్చారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. విధ్వంసాలను మళ్లీ రెచ్చగొట్టేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనే నడిచిందని ఆక్షేపించారు. ఇప్పుడు నీతులు చెబుతున్న జగన్‌కు గత ఐదేళ్ల విధ్వంసాన్ని అతనికే గుర్తు చేయాలని అన్నారు. నోటి పారుదల శాఖ నుంచి అంబటి రాంబాబు ఇంకా బయటకు రానట్లున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు.గంజాయిపై ఉక్కుపాదం..అంతకుముందు... సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు హోం మంత్రి అనిత. గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు.

## ఇది చారిత్రాత్మక ప్రయాణం.. శుభాంశు శుక్లాకు లోకేష్ అభినందనలు

గ్రూప్ కెప్టెన్ శుభాంశ్ శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి మొదటి ఇస్రో అంతరిక్ష యాత్రికుడిగా రికార్డు సృష్టించారని మంత్రి లోకేష్ అన్నారు. యాక్సియం - 4 అంతర్జాతీయ అంతరిక్ష స్పెస్ స్టేషన్‌లో దిగడం గర్వకారణమని పేర్కొన్నారు.అమరావతి, జూన్ 25: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో నిలిచారు. శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరి వెళ్లారు. దీనిపై మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా శుభాంష్ శుక్లా, అతని బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ ప్రయాణం ఎదురులేని భారత ఆత్మకు నిదర్శనంగా నిలుస్తుందంటూ మంత్రి ట్వీట్ చేశారు.గ్రూప్ కెప్టెన్ శుభాంశ్ శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి మొదటి ఇస్రో అంతరిక్ష యాత్రికుడిగా రికార్డు సృష్టించారు. యాక్సియం-4 అంతర్జాతీయ అంతరిక్ష స్పెస్ స్టేషన్‌లో దిగడం గర్వకారణం. ఇది చారిత్రాత్మక ప్రయాణంగా నిలిచిపోతుంది ధైర్యం, ముందుచూపు, ఎదురులేని నూతన భారత ఆత్మకు నిదర్శనంగా నిలుస్తుంది' అంటూ ట్వీట్ చేస్తూ.. ఇస్రోకు, నాసాకు, స్పేస్ ఎక్స్‌కు యాక్సియం-4, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, స్పేస్ ఒడిస్సికి ట్యాగ్ చేశారు మంత్రి లోకేష్.

## అంతరిక్షంలోకి శుభాంశు..

### మొదటి సందేశం ఇదే..

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వచ్చిన యాక్సియమ్-4 అంతరిక్షయానం విజయవంతమైంది. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో నాసాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్




నుంచి స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 స్పేస్ క్రాఫ్ట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆకాశంలోకి దూసుకెళ్లిన 8 నిమిషాల్లోనే స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సురక్షితంగా భూమికి తిరిగి వచ్చేసింది. భారత ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు క్రూ డ్రాగన్ క్యాప్సుల్‌లో ఇంటర్ నేషనల్ స్పేస్ స్టేషన్‌కు చేరుకున్నారుదాదాపు 40 ఏళ్ల తర్వాత మరో భారతీయుడు అంతరిక్షంలోకి చేరుకున్నాడు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా శుభాంశు రికార్డు సృష్టించాడు. ఐఎస్ఎస్‌కు చేరుకున్న తర్వాత శుభాంశు శుక్లా మొదటి సందేశాన్ని పంపారు. ఆ సందేశంలో.. 'నా ప్రియమైన భారతీయులకు నమస్కారం. చాలా కాలం తర్వాత మనం మళ్లీ అంతరిక్షంలోకి వచ్చేశాం. ప్రయాణం అద్భుతంగా ఉండింది. నాతో పాటు నా భుజాలకు మూడు రంగుల జెండా ఉంది. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు.యాక్సియమ్-4 మిషన్ మొదలవ్వడానికి ముందు శుంభాశు శుక్లా.. భార్య కామ్నా శుభను ఉద్దేశించి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. 'అద్భుతమైన భాగస్వామిగా ఉన్నందుకు కామ్నాకు ప్రత్యేక ధన్యవాదాలు. నువ్వు లేకుండా ఇవేవీ సాధ్యం అయ్యేవి కావు' అని పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలు ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (అబాఇ) కీలక నిర్ణయం తీసుకుంది. 2026 నుంచి సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలు ఏడాదిలో రెండుసార్లు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మొదటి విడత పరీక్షలు ఫిబ్రవరిలో ఉంటాయి. ఈ పరీక్షలకు విద్యార్థులంతా తప్పనిసరిగా హాజకావాల్సి ఉంటుంది. ఇక రెండో విడత పరీక్షలు మేలో ఉంటాయి. ఇది ఐచ్ఛికం. తమ పెర్ఫారమెన్స్ పెంచుకోవాలని ఆశించే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇంటర్నల్ అసెస్‌మెంట్ మాత్రం అకడమిక్ సెషన్‌లో ఒకేసారి ఉంటుంది.సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోల్ సంయమ్ భరద్వాజ్ మాట్లాడుతూ.. పరీక్షల ఫస్ట్ ఫేజ్ ఫిబ్రవరిలోనూ, రెండో ఫేజ్ మేలోను ఉంటాయన్నారు. ఏప్రిల్, జూన్‌లో ఫలితాలు వెలువడతాయని తెలిపారు. ఫస్ట్ ఫేజ్‌కు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని, రెండో ఫేజ్ వారివారి ఇష్టమని చెప్పుకొచ్చారు.

# సంపాదకీయం

## అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జెన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖిల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది.

# బదిలీపై వెళ్లిన జిల్లాకు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కు సత్కారం





భీమవరం జూన్ 25 (శ్రీచక్ర )పశ్చిమగోదావరి జిల్లాకు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గా జులై 2022 నుండి 2025 వరకు మూడు సంవత్సరములు అత్యుత్తమ సేవలు అందించి వరుసగా ఆరుసార్లు అవార్డులు అందుకొని డబల్ హ్యాట్రిక్ రికార్డ్ సృష్టించిన టి శివరామ ప్రసాద్ ఇటీవలే కృష్ణాజిల్లాకు బదిలీ అయిన సందర్భముగా బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల సిబ్బంది సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హాజరు అయ్యారు. అలానే ఈ సభలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తాసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు, పౌరసరఫరాల సిబ్బంది, మరియు రైస్ మిల్లర్లు తదితరులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ వారు మరియు ఇతర జిల్లా మరియు మండల స్థాయి అధికారులు ఈ మూడేళ్లలో టి.శివరామ ప్రసాద్ తో వారికి కలిగిన అనుభవాలను అందరితో పంచుకోవడం జరిగినది. ప్రస్తుత జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ జిల్లాకు నియమితులైనప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే వారికి ఫోన్ చేసి సంప్రదించినట్టు తెలిపారు అందులో శివరామ ప్రసాద్ ఒకరు అని తెలియజేశారు. వారు మీరు ఎప్పుడు వచ్చినా పర్వాలేదు ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాను అని ఫోన్ కాల్ లో అన్నారు అని తెలియజేశారు. అలానే ఆయన చెప్పినట్టుగానే ఇతర శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయ పరుచుకుంటూ నేను ఇచ్చే ఆదేశాలను అందరికీ తెలియపరుస్తూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయవంతం చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం దిగుమతి పశ్చిమగోదావరి జిల్లా అయినప్పటికీ ఎటువంటి అవంతరాలు లేకుండా విజయవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేశారు. అలానే ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద చౌక ధర దుకాణాల వద్ద అందుబాటులో ఉంచవలసిన నిత్యవసర సరుకులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇచ్చిన కాల పరిమితిలోనే వాటిని అక్కడ అందుబాటులో ఉంచేవారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నందు కూడా జిల్లాను ఎప్పుడూ రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాలలోనే నిలబెట్టేవారు. అంతేకాకుండా జిల్లా జాయింట్ కలెక్టర్ వారు టీ శివరామ ప్రసాద్ గారు చాలా పోటీ తత్వము కలిగిన మనిషి అని కొనియాడారు. ఈమధ్య డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనము పథకం కింద పిల్లల కొరకు ఫైన్ క్వాలిటీ రైస్ ను 25 కేజీల బస్తాలలో స్కూళ్లకు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. అయితే ఆ రైసు జిల్లాలో అందుబాటులో లేదు. అయినా సరే పైన క్వాలిటీ రైస్ అందుబాటులో ఉన్న జిల్లాలను కూడా దాటి పశ్చిమగోదావరి జిల్లాలో మొదటి స్థానంలో ఉంచడం జరిగినది. దీనికి ఆయన ఎంతో శ్రమ పడ్డారు. దాదాపు 29 సంవత్సరాల సర్వీస్ అయ్యాక కూడా జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్న ఉత్సాహం ఆయనలో ఉండడం చాలా గొప్ప విషయమని అలానే ఆయనను చూసి ఆ పోటీ తత్వమును అందరూ అలవర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ గారు తెలిపారు. అంతేకాకుండా ఆయన దృష్టిలో సెలవులు తీసుకోకుండా పనిచేసేది ఎవరంటే ఒకరు రెవెన్యూ డివిజనల్ అధికారి నరసాపురం ఇంకొకరు టీ. శివరామ ప్రసాద్ అని తెలిపారు. అలానే ఈ క్షణమైనా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర జిల్లా అధికారులు అయిన జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డిప్యూటీ కలెక్టర్, జిల్లా రవాణా అధికారి, పీడీ డిఆర్డిఏ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ ఇతర మండల అధికారులు కూడా వారితో ఉన్న అనుబంధాన్నీ పంచుకున్నారు. ఆయన పని రాక్షసుడు అని అందరూ తెలియజేశారు. అందరితో కలిసిపోయి అందరితో ఎలా అన్న పని చేయించుకోగలడని, ఉదయం 7 నుంచి రాత్రి 11 వరకు పనిచేస్తూనే ఉంటారని తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా టీ.శివరామ ప్రసాద్ గారు జాయింట్ కలెక్టర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే వచ్చిన ఇతర అధికారులకు, సిబ్బందికి, రైస్ మిల్లర్లకు కృతజ్ఞతలు తెలియజేసారు. నేను విజయవంతంగా నా కార్యకలాపాలను ఈ జిల్లాలో నిర్వహించగలిగాను అంటే అది మీ అందరి యొక్క పూర్తి సహకారం మరియు తోడ్పాటుతోనేనని అందరికీ తెలియజేసి ధన్యవాదాలు తెలిపారు.

# యోగా దినోత్సవం పురస్కారం అందుకున్న ఆర్డీవో అఖిల

**కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రధానం మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ ఎంపీడీవో లకు దక్కిన పురస్కారాలు**

**పురస్కారం అందుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారిణి యోగా దినోత్సవ పురస్కారాలు అందుకున్న పలువురు అధికారులు**









రామచంద్రపురం, జూన్ 25( శ్రీచక్ర)రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఆర్డీవో దేవరకొండ అఖిల తోపాటు పలువురు అధికారులకు సైతం యోగ దినోత్సవ పురస్కారాలు దక్కాయి. ఈ మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి భవన్లో ఈ పురస్కారాలను కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి చేతులు మీదుగా అందుకున్నారు. ఈనెల మూడో తేదీన బీచ్, దేవాలయ యోగాసనాల కార్యక్రమంలో భాగంగా అంతర్వేది సముద్రతీరం నందు 3వేల మందితో నిర్వహించిన వృక్షాసన భారీ మానవహార యోగాసనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు దక్కిందని ఈసంధర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ అవార్డు విజయోత్సవ వేడుకలను స్థానిక గోదావరి భవన్ నందు అధికారులతో నిర్వహించారు. కోనసీమ జిల్లాకు యోగేంద్ర నోడల్ అధికారిగా నియమింపబడ్డ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సారధ్యంలో జిల్లా స్థాయి,డివిజనల్ స్థాయి అధికారులు బృందం అంతర్వేదిలో 3వేల మందితో, వాడపల్లిలో 5 వేలమందితో, ద్రాక్షారామంలో 2 వేల మందితో పాటుగా రైతులు, సీనియర్ సిటిజెన్సు, కార్మికులు వంటి ప్రతి వర్గానికి నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయన్నారు. ఈ సందర్భంగా యోగాంధ్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషానీతి., ఐ.ఏ.ఎస్, మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి పర్యవేక్షణలో జిల్లాకు ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా మాస ఉత్సవాలలో భాగంగా 22 మండలాలు 4 మున్సిపాలిటీలు పరిధిలో జిల్లాలో సగ భాగం అయిన 8 లక్షల మంది 4,650 వేదికలలో యోగాసనాలు వేశారన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదో కాదని, ఈ అవార్డు సాధించడం వెనుక ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఆర్డీవో డి.అఖల, రామచంద్రపురం తహసిల్దార్ బి.మృత్యుంజయరావు, ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి అల్లు వెంకట దుర్గా భవాని, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కే.వి.ఆర్.ఆర్.రాజు, రామచంద్రపురం మండల పరిషత్ అధికారిణి కే.పద్మజ్యోతి, తదితర అధికారులకు ప్రశంసా పత్రాలు అందించి ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ బీ.కృష్ణారావు, డిఆర్ఓ రాజకుమారి, జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీరంగంలో శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్న పీఠాధిపతులు



మంత్రాలయం, జూన్ 25(శ్రీచక్ర) : తమిళనాడులోని శ్రీ రంగంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు బుధవారం శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ముందుగా శ్రీ రంగం ఆలయ అధికారులు పీఠాధిపతులకు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించి ఆహ్వానం పలికారు.

## పోలింగ్ కేంద్రాల్లో రేషనలైజేషన్ గురించి చర్చ



తిరుపతి,జూన్ 25(శ్రీచక్ర):కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు రాష్ట్ర రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ వారిచే జిల్లా రెవెన్యూ అధికారి వారిచే సమావేశం నిర్వహించబడినది.డిఆర్ఓ మాట్లాడు తూ పోలింగ్ కేంద్రంలో రేషనేలైజేషన్ గురించి చర్చించడం జరిగింది.అనగా ప్రతి పోలింగ్ కేంద్రం నందు 1200 మంది ఓటర్లు మాత్రమే ఉంటారని డిఆర్ఓ తెలియజేశారు.ఎన్నికల విభాగపు పర్యవేక్షకులు డిటి ఉషారాణి సీనియర్ అసిస్టెంట్లు వెంకటరమణ చంద్రకళ,పవన్ పాల్గొన్నారు

## పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం జూన్ 25(శ్రీ చక్ర)జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో పి జి ఆర్ ఎస్ లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్, జాయింట్ ఎల్ పి ఎం ఎస్ సంబంధించిన పురోగతిపై బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి, డివిజన్ మరియు మండల సర్వేలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి శ్రద్ధ పెట్టి పనిచేయాలని సర్వే అధికారులును ఆదేశించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్జీదారుడుతో మాట్లాడి అర్జీల పై మళ్లీ పునఃసమీక్ష చేయాలని అన్నారు. తల్లికి వందనం అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు జాయింట్ ఎల్ పి ఎం ఎస్ వలన ఆగి ఉంటే సంబంధిత పట్టాదారులు గ్రామసచివాలయం లేక మీసేవ కేంద్రములలో ఆన్లైన్ సబ్ డివిజన్ అప్లై చేయుటకు ప్రతి రీసర్వే పూర్తి అయిన గ్రామంలో డ్రైవ్ జరపబడుతుందని అన్నారు. సర్వేకు సంబంధించి నామ మాత్రపు ఫీజు రూ.50/- చలానా చెల్లించాలని ఆయన అన్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని జిల్లాజాయింట్‌కలెక్టర్‌రాహుల్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ఇన్చార్జ్ అధికారి కె.శ్రీనివాస రావు,డివిజన్‌సర్వేఅధికారులుజి.మల్లికార్జునరావు, కె.నాగభూషణం,కె.కరుణ కుమార్,మండలసర్వేలు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమర్జెన్సీ నిరసనగా బిజెపి శ్రేణులు నిరసన.

కాజులూరు , జూన్ 25(శ్రీచక్ర):గత 50 సంవత్సరాలు క్రితం కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీ పాలనకు నిరసనగా మండల బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధవారంమండల కేంద్రమైన కాజులూరులో మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన గ్రామస్థులు కాగడాలతో ప్రదర్శననిర్వహించిఅనంతరంర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు మాట్లాడుతూ నాడు ఎమర్జెన్సీకి ఎదురు నిలిచి రాజ్యాంగ విలువలు కాపాడడానికి పోరాడిన మహనీయులందరికి ఈ సందర్భంగా వందనాలు తెలియజేశారు .ప్రజాస్వామ్యాన్ని మంటకలిపి పత్రికా స్వేచ్ఛని హరించి భారత దేశ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిల్చిన ఈరోజును కేంద్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ, డా! బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం ఈ కార్యక్రమంలో, గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల ఏర్పాటుకొఱకు కమిటీ స్థల పరిశీలన



వరదయ్యపాలెం,జూన్ 25(శ్రీచక్ర):కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ (ఎఫ్ఏసి)ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కమిటీ వరదయ్యపాలెం సందర్శించారు.అర్జీదారు ముగాల వెంకయ్య(ఎన్టీఆర్ వెంకయ్య)విజ్ఞప్తితో,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో,రెండవసారి డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కమిటీ వరదయ్యపాలెం రావడం విశేషం.శ్రీకాళహస్తి ఎస్ వి ఏ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై నాగరాజు నాయుడు,సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుజాత, శ్రీకాళహస్తి ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే నరసింహ వర్మ కమిటీగా వరదయ్యపాలెం సందర్శించారు.ఈ క్రమంలో వరదయ్యపాలెం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి తో కలసి స్థలం పరిశీలించారు.డిగ్రీ కళాశాలకు అనుకూలంగా ఉన్నట్టు,నివేదికన ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాతారి ప్రశాంత్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ లతో తహసీల్దార్ సుధీర్ సమావేశం



వరదయ్యపాలెం,జూన్ 25 ప్రజలకు ఇబ్బంది లేకుండా నిత్యావసరకుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహసీల్దార్ సుధీర్ రేషన్ డీలర్ లకు సూచించారు.26వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రత్యేక ప్రతిభావంతులకు,సీనియర్ సిటిజెన్ లకు వారింటివద్దకే బియ్యం పంపిణీ చేయాలని,ప్రభుత్వం నిర్ణయంకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ తునిక యంత్రాలు సాంకేతిక తలెత్తకుండా చూసుకోవాలని తహశీల్దార్ కు తెలిపారు.ఈ సమావేశంలో చెంచుకృష్ణయ్య, రవి, లోకనాదం,సోమసుందరం,బుజ్జమ్మ, బాబు,తదితర రేషన్ షాప్ ల డీలర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా భీమేశ్వర స్వామి కార్య నిర్వహణాధికారి దుర్గాభవానికి ప్రశంసాపత్రం



రామచంద్రపురం, జూన్ 25( శ్రీచక్ర)దేవాదాయ ధర్మదాయ శాఖ, శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 9వతేదీన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గ భవాని ని కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.ఈమేరకు బుదవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి భవన్ నందు ఈ ప్రశంసా పత్రాన్ని వెంకట దుర్గ భవాని కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గ భవానిని పలువురు అభినందించారు.

## బత్తులవల్లం చెక్ పోస్ట్ వద్ద నాకాబంది. ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు తప్పవు.

వరదయ్యపాలెం,జూన్ 25(శ్రీచక్ర): వరదయ్యపాలెం మండలం,బత్తులవల్లం చెక్ పోస్ట్ వరద వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.హెల్మెంట్ లేకపోయినా,లైసెన్స్ లేకపోయినా,ఇన్సూరెన్స్ లేకపోయినా,త్రిబుల్ రైడింగ్ చేసిన,సెల్ఫోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడ్ తదితర విషయాలపై దృష్టి పెట్టి తనిఖీ చేసి అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఫోర్ వీలర్ నడిపే వాళ్ళు సీట్ బెల్ట్ లు తప్పక వాడాలి సూచించారు.ట్రాఫిక్ రూల్స్ ను ఉళ్ళంఘినీచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబు,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో పర్యటించిన చెప్కో అడ్వైజరీ కమిటీ బృందం


### మురుగునీటి శుద్ధి విధానాన్ని ప్రశంసించిన బృంద సభ్యులు





తిరుపతి,జూన్ 25(శ్రీచక్ర):తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు డిల్లీ నుండి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య , పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు.అమృత్ లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్ లైన్ మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ అండ్ అమృత్ లోని చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా,అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు.బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజి యుజిడి నెట్వర్క్ ప్రదాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు.ప్రధాన పైప్ లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని,ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు.అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రాబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు.అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు.నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ది చేయడం,పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ మురుగునీటి శుద్ధి విధానాన్నిఇంజినీరింగ్ అధికారులు వివరించారు.ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు.శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు.మురుగునీటి శుద్ధి విధానం బాగుందని ఈ మొత్తం విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో రూపొందించాలని అధికారులకు సూచించారు.అడ్వైజరీ కమిటీ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్,మునిసిపల్ ఇంజినీర్ గోమతి,డి.ఈ.రమణ, ఏ.ఈ.శిల్ప,మస్తాన్,తదితరులు ఉన్నారు.

## విద్యార్ధులకు ప్రతిభా పురాష్కారాలు నగదు బహుమతి,ప్రసంసాపత్రం బహుకరణ





తడ,జూన్ 25(శ్రీచక్ర):సూళ్లూరు పేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో తడ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయులు సురేశ్ బాబు,ప్రధాన ఉపాధ్యాయురాలు హరిత,ఉపాధ్యాయురాలు మాధవి,రమాదేవి సమక్షంలోసంస్థ ప్రతినిధులు మన్నెముద్దు చంద్రబాబు,అలవల భాస్కరరావు,వి రత్నబాబు,చందా కృష్ణయ్య,కే నరేష్,మన్నెముద్దు శ్రీనివాసులు,డివిజనల్ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ప్రతిభా పురస్కారా లు అందజేశారు.ప్రతిభా పురస్కారం అందుకున్న వారిలో తడ మండలం ప్రథమ స్థానం తొండా వర్షిణి 5116/-,తుమ్మూరు మేఘన మండల ద్వితీయ స్థానం 4116/-,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడ నుండి పాఠశాల ప్రథమ స్థానం నేంద్రంబాకం వెంకటేష్ 3116/- పాఠశాల ద్వితీయ స్థానం షేక్ రెహన్ 2116/-, ప్రతిభ కనబరిచిన మరో 10 మంది 1116/- చొప్పున, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల చిన్నమాంబట్టు నుండి మండల ద్వితీయ స్థానం నల్లపాటి వర్షిత 4116/- పాఠశాల ద్వితీయ స్థానం మన్నె శ్రావ్య 2116/- పాఠశాల స్థానం కామిరెడ్డి కార్తీక్ రెడ్డి 1116/-,ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ తడ అక్కంపేట నుండి మండల తృతీయ స్థానం పులి కమల కుమారి 3116/-, పాఠశాల ద్వితీయ స్థానం సదల లక్ష్మి దీపక్ 2116/-, పాఠశాల తృతీయ స్థానం కుప్పంపాటి మనోజ్ 1116/-,ఆవులపాటి మనోహర్ సోనాక్షి 1116/-,వాటంబెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రథమ స్థానం మేదిపాలెం నిత్యశ్రీ కి 3116/- రూపాయలు అందజేయడం జరిగింది.సులూరుపేట(బాలురు- బాలికల రెండు పాఠశాలలు)మంగళ పాడు, కోటపోలూరు,తడ( బాలూరు- బాలికలు 2 పాఠశాలకు), మాంబట్టు,అక్కంపేట, వాటంబెడు...మొత్తం తొమ్మిది పాఠశాలలకు గాను రూ.1,05,844/- బహుమతులు అందిస్తున్నట్టు ఎం ఎం చంద్రబాబు పేర్కొన్నారు.చేయి చేయి కలుపుదాం,అందరికీ చేయూతనిద్దాం,అందరిని ప్రేమిద్దాం,అందరి ప్రేమను పొందుదాం.ఆచార్య భరద్వాజ సేవా సంస్థ లక్ష్యం అని అన్నారు.ఈ సందర్భాన్ని పురష్కరిం చుకుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, సూళ్లూరుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు మండలాలకు గ్రామీణ వైద్యు విజ్ఞాన అవగాహన సదస్సు...!

### జిల్లా అధ్యక్షులు కోన అధ్యతన కార్యక్రమం అధునాతన చికిత్సలు గురించి వెల్లడి బ్రెయిన్ స్ట్రోక్ గుర్తింపుపై అవగాహన



రామచంద్రపురం, జూన్ 25( శ్రీచక్ర)కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) మండపేట, ఆలమూరు,రాయవరం మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. మండపేట హ్వాటల్ సూర్య గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పిఎంపి అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రి కి చెందిన శ్రీకర్ హాస్పిటల్ కు చెందిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జి రోహిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ట్రామా కేసులలో అత్యవసరంగా చేసే ప్రాధమిక వైద్యం తెలిపారు. శ్రీకర హాస్పిటల్ లో జాయింట్ రీప్లేస్ మెంట్ కు అందించే అత్యంత అధునాతన చికిత్సల గురించి వివరించారు. న్యూరోసర్జన్ డాక్టర్ చంద్రకాంత్ వర్మ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ ను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎన్జీ పృథ్వి కృష్ణ మాట్లాడుతూ కాలానుగుణంగా వర్షాకాలంలో వచ్చే టైఫాయిడ్,డయేరియా,కామెర్లువంటి వ్యాధుల గురుంచి వివరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఎంపీ ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, జిల్లా పిఎంపి కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు, జిల్లా పిఎంపి కోశాధికారి మట్టా వీరబాబు,జిల్లా పి ఎంపి అసోసియేషన్ ఉపాధ్యక్షులు నౌడు వెంకట రమణ,జిల్లా సహాయకార్యసర్శి రాము,మండల ప్రధానకార్యదర్శి ఇరవాడ రవికుమార్,ఇందన వెంకటేశ్వర్రావు,పెదపాటి విష్ణు పియంపిలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం జూన్ 25 (శ్రీ చక్ర)భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌను వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి సూపరింటెండెంట్ మరాపు సన్యాసిరావు, టిడిపి ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, జనసేన ప్రతినిధి బి.జయ శివ, తదితరులు ఉన్నారు.



## వైభవంగా ముత్యాలమ్మ జాతర,తీర్థ మహోత్సవాలు

### తీన్మార్,గరగ నృత్యాలతో పట్టణ వీధుల్లో సందడి విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ బారీ అన్నదాన సమారాధన కార్యక్రమం



రామచంద్రపురం, జూన్ 25(శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర, తీర్థం, వైభవంగా నిర్వహించారు కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరుగాంచిన శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయంలో తొగరు మూర్తి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి అమ్మవారి గరగలను ఎత్తి సంబరం మొదలు పెట్టించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పండితులతో సరస్వతి దేవి పూజలు నిర్వహించి పెన్నులు, పుస్తకములు పంపిణీ చేశారు.అనంతరం తీన్మార్ డప్పులతో,గరగల నృత్యాలతో,చిన్నారుల సంప్రదాయ కోలాటాలతో, బాణాసంచాలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించి ప్రతీ గడపకు అమ్మవారి ఆశీర్వాదం అందించారు.వైయస్సార్ నగర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్, పట్టణ ప్రధాన రహదారులలో ఊరేగింపు నిర్వహించి రాజగోపాల్ సెంటర్లో ముత్యాలమ్మ వారి ఆలయ గౌరవాధ్యక్షుడు తొగరుమూర్తి ఇంటికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు ప్రజలకు శీతల పానీయాలను అందించారు.ఆలయం వద్దబారీ అన్నదానం.అమ్మవారి





తీర్థం పురస్కరించుకుని మధ్యాహ్నం 11 గంటల నుంచి బారు అన్నదానం కార్యక్రమాన్ని తొగరు మూర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. రామచంద్రపురం పట్టణ ప్రజలు పరిసర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ముత్యాలమ్మ వారి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తొగరు మూర్తి మాట్లాడుతూ 2007వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు ప్రతీ సంవత్సరం ముత్యాలమ్మ తీర్థం సందర్భంగా భక్తులకు అన్నదానం చేస్తున్నానని, అలాగే రామచంద్రపురం పట్టణ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు వారి లక్ష్యసాధనలో ఉన్నత శిఖరాలు సాధించాలనే ఉద్దేశంతో వారిచే సరస్వతి దేవి పూజలు నిర్వహించి పుస్తకములు,పెన్నులు అందజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యానాదుల సంఘం అధ్యక్షులు మర్రి గణపతి,కార్యదర్శి రెడ్డి కృష్ణ, మద్దెల అశోక్, కొమరగిరి వెంకటరమణ,గొర్రెల నరసింహమూర్తి ఒలిలిశెట్టి బాబి,తొగరు సుబ్బారావు,తొగరు బ్రహ్మాజీ, దుర్గాప్రసాద్ అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కాడెద్దులకు మారిన గిరిజనులు

విశాఖపట్టణం, జూన్ 25,రైతులు పొలం పనులు చేయాలంటే దుక్కి దున్నాలి. దుక్కి దున్నాలంటే ఎద్దులతో పని. కానీ తమ ఎద్దులు, ఆవులను బెంగాల్ టైగర్ చంపడంతో, పరిహారం అందకపోవడంతో రైతు కుటుంబాలే కాడెద్దులుగా మారి దుక్కి దున్నుతూ నిరసన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధిలో ఈ సీన్ కనిపించింది. అన్నదాతల కష్టాలు చూసిన వారు ప్రభుత్వం వారికి అండగా నిలవాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ బూరిగ. చిన్నకోనిల గ్రామాల్లో గిరిజన ఆదివాసి రైతులు సోముల పైడమ్మ, సోముల చిన్న గంగమ్మ, కోటపర్తి గంగులు, కరాసి లచ్చమ్మ, బూరిగ గౌరమ్మ లి/0 ధర్మయ్యలకు చెందిన 3 ఆవులు, 4 ఎద్దులు 2023 జనవరి మొదటి వారంలో అడవిలో మేతకు వెళ్లాయి. ఆ సమయంలో బెంగాల్ టైగర్ దాడి చేసి వారి ఆవులు, ఎద్దులను చంపింది. ఈ విషయంపై అనంతగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాక్. ఔనీ. 492/2022/సం. 8-2-2023 న పులి చంపేసి ందని నిర్ధారించారు. పాడేరు డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కు ఆవుల మృతిపై నివేదిక సైతం పంపించారు. ఫారెస్ట్ అధికారులు వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా చనిపోయిన తమ ఎద్దులకు, ఆవులకు సంబంధించి రావాల్సిన నష్ట పరిహారం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే తమది వ్యవసాయ ఆధారిత కుటుంబం. ఎద్దులు, ఆవుల ద్వారానే దున్నుతూ పొలం సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఎద్దులు కొనుక్కోవాలంటే సంతలకు వెళ్లి కనీసం జత ఎద్దులకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అంత డబ్బులు మా దగ్గర లేవు. దీంతో మా వ్యవసాయ పనులు సాగాలంటే తామే స్వయంగా నాగలి పట్టి కాడెద్దులుగా మారి పొలాన్ని దున్నుతూ నిరసన వ్యక్తం చేశారు. ఐటిడిఏ ఖనీ, అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పులి చంపేసిన తమ దుక్క ఎద్దులు, ఆవులకు ఫారెస్ట్ అధికారుల ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. రొంపిల్లి బీట్ ఆఫీసర్ కు పలుమార్లు తమకు రావాల్సిన నష్ట పరిహారం కోసం అడిగారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు వస్తే ఇస్తామని వారు చెబుతున్నారు. మూడు ఏళ్లు గడిచినా తమకు నష్ట పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఎద్దులు లేక, వ్యవసాయం చేయలేకపోతున్నాం.. పూట గడవటం కష్టంగా మారిందని వాపోయారు. తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. నెల రోజుల్లో తమకు రావాల్సిన నష్ట పరిహారం ఇవ్వకపోతే కనుక అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఎదుట నాగళ్లతో తాము కాడెద్దులుగా దుక్కు దున్నుతూ ఆందోళనకు దిగుతామని చెప్పారు. బాధిత గిరిజన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు డిమాండ్ చేశారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి కలిసి దర్శనం చేసుకున్నారు.

పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి వేరువేరుగా స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపం లో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ ఎమర్జెన్సీకి 50 వసంతాలు-నిరసనగా బిజెపి ర్యాలీ

## హాసనబాదలో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం







రామచంద్రపురం జూన్ 25 (శ్రీచక్ర)కాంగ్రెస్ పార్టీ 1975 జూన్ 25 న విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జన్సీ) కు నేటికి 50 సంవత్సరములు, అందుకు నిరసనగా రామచంద్రపురం మండలం హసన్ గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో గ్రామస్థులు ర్యాలీ నిర్వహించారు.ప్రజాస్వామ్యాన్ని మంటకలిపి పత్రికా స్వేచ్ఛని హరించి భారత దేశ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిల్చిన ఈరోజును కేంద్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ, డా! బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు హసన్ బాద గ్రామంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేశారు. ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను వ్యతిరేకించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తూ రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీకి ఎదురు నిలిచి, రాజ్యాంగ విలువలు కాపాడటానికి పోరాడిన మహనీయులందరికీ ఈ సందర్భంగా సర్పంచ్ వందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా అగస్తేశ్వర స్వామి రథోత్సవం

## మంత్రి సుభాష్ చొరవతో మూడేళ్ల తర్వాత పునః ప్రారంభంతో రథోత్సవం









రామచంద్రపురం, జూన్ 25(శ్రీచక్ర)శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి సన్నిదిలో వైభవంగా రథోత్సవ కార్యక్రమమురాష్ట్ర మంత్రి సుభాష్ చొరవతోకన్నుల పండుగగా బుధవారం ప్రారంభమైంది. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని మంత్రి సుభాష్ తండ్రి,సత్యం ప్రారంభించారు.కొన్ని అనివార్య కారణాల వలన ఆగిపోయిన రథోత్సవం మంత్రి సుభాష్ చొరవతో మళ్లీ పునః ప్రారంభం కావడంతో భక్తులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ సీనియర్ నేత సత్యం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు సమక్షంలో రథోత్సవం ప్రారంభించారు. రామచంద్రపురం శ్రీ అగస్తేశ్వర స్వామివారి దివ్య కళ్యాణోత్సవం అనంతరం 5వ రోజు రథోత్సవం జరగడం పరిపాటి. స్వామివారి రథానికి నిర్మాణపరమైనలోపంతో మరమ్మతురావడంతోఈ సంవత్సరం స్వామి రథోత్సవం లేదనే భావనతో స్థానిక భక్తులంతా మిన్నకుండిపోయారు.శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామివారి దివ్య కళ్యాణం అనంతరం రథోత్సవం జరపకపోతే వైభవం కొరవడుతుందనే సంకల్పంతో మంత్రి సుభాష్ రథం విషయంలో తనదైన శైలిలో చొరవ తీసుకున్నారు. రథాన్ని సకల విధాలుగా పటిష్టపరిచి, సకల సుందరంగా అలంకరింప చేసి రథోత్సవానికి సిద్ధం చేశారు. స్వామివారి అమ్మవారు కళ్యాణోత్సవం జరిగి ఐదవ రోజైన బుధవారం దివ్య రథం అంగరంగ వైభవంగా ముస్తాబై శ్రీ అగస్టేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవారు అధిరోహించగా రామచంద్రపురం పురవీధులలో విహరించింది. ఈ రథోత్సవంలో కూటమి నాయకులు, భక్తులు, ప్రజలు కలసి రథాన్ని అనుసరించారు. రథానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూర్వ వైభవం తెప్పించారని ఆలయ అర్చకులు ఎర్రయ్య, పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సుభాష్ కి ఆయన తండ్రి సత్యంకి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి



విజయవాడ, జూన్ 25 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ప్రతినిధిగా రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ లకు,జిల్లాపరిషత్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన మరియు నిధులు, విధులు, అధికారాలపైనవినతి పత్రంబుధవాసమర్పించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి. ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 వేల గ్రామాలలో నివసిస్తున్న గ్రామీణ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడినటువంటి గ్రామ పంచాయతీకి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్ ....మండల పరిషత్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీటీసీ, ఎంపీపీ.. జిల్లా పరిషత్ ప్రాతినిధ్యం వహిస్తున్న జడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందని తెలియజేశారు. అంతేకా కుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేసిన పనులకు వెంటనే నిధులు విడుదల చేయమని కోరడం జరిగింది.అందుకు స్పందించిన ముఖ్యమంత్రి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీని ఇవ్వడం జరిగిందని బిర్రు ప్రతాప్ రెడ్డి తెలియజేశారు.

# కూటమి కాన్ఫిడెన్స్ లెక్కంటో...




విజయవాడ, జూన్ 25, ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ జగన్ వర్సెస్ పవన్ ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఆ ఇద్దరి మధ్య నెక్స్ట్ లెవల్‌లో మాటల యుద్ధం కొనసాగింది. ఇక ఏడాదిగా చూస్తే జగన్, పవన్ మధ్య అప్పుడప్పుడు డైలాగ్ వార్ నడుస్తున్నా ఇష్యూ బేస్డ్‌గా మాట్లాడి అక్కడితో వదిలేస్తున్నారు. ఇప్పుడు మరోసారి జగన్, వైసీపీపై పవన్ కౌంటర్లు వేస్తుండటంతో రాజకీయ వేడి రాజుకుంటోంది.జగన్ రెంటపాళ్ల పర్యటనలో ప్లకార్డులు, ఆ తర్వాత ఆయన కామెంట్స్‌తో పొలిటికల్ హీట్ పెరిగింది. వైసీపీ, జగన్ టార్గెట్‌గా పవన్ స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. తొక్కి నార తీస్తామని, మక్కెలు విరగగొట్టి కూర్చోబెడతామంటున్నారు పవన్. అసాంఘిక శక్తులను ఏరివేస్తామన్నారు. రోడ్లెక్కి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే అసలు ఊరుకోమంటున్నారు. గొంతు కోస్తామని అంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సరదాగా ఇక్కడ ఎవరూ కూర్చోలేదంటున్న పవన్..అధికారంలో ఉన్నపుడు అరాచకాలు సృష్టించారని ఇపుడు కూడా అలాగే చేద్దామనుకుంటే లైట్ తీసుకునే ముచ్చటే లేదంటున్నారు.అంతే కాదు కూటమి ఐక్యతకు తాను ప్రాధాన్యత ఇస్తానని 20 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగుతుందని క్లారిటీగా చెబుతున్నారు పవన్. మళ్లీ జగన్ ప్రభుత్వం రానే రాదు..తాను మాట ఇస్తున్నానంటున్నారు పవన్. కనీసం పదిహేనేళ్లు కూటమి పవర్‌లో ఉంటుందని భరోసా ఇస్తున్నారు.అటు సీఎం చంద్రబాబు మాట తీరులోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పాలనే ఆలోచన బాబు ప్రసంగాల్లో స్పష్టమవుతోంది. అన్నీ చేసేశామని చెప్పటం లేదు కానీ..ఊహించిన దానికంటే ఎక్కువగా..చెప్పనివి కూడా చేశామని మాత్రం చెప్పగలను అంటున్నారు చంద్రబాబు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ప్రయాణం మొదలైందో..ఏడాదిలో ఏం సాధించామో ప్రజలే విశ్లేషించుకోవాలని కోరుతున్నారు.అయితే అటు చంద్రబాబు, ఇటు పవన్ మాటల్లో అయితే వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. దీని వెనుక మర్మమేంటన్న దానిపై మాత్రం పెద్దఎత్తున డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ స్కీమ్‌లలో చాలావరకు అమలు చేశారు. ఇంకా ఒకటో, రెండో స్కీమ్‌లు పెండింగ్‌లో ఉంటే..వాటిని ఎప్పటి నుంచి ఇంప్లిమెంట్ చేస్తామో షెడ్యూల్ కూడా ప్రకటించేశారు.ఇక రోడ్లు బాగు చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతున్నారు. పైగా వైసీపీ వ్యవహరిస్తున్న తీరు తమకు ప్లస్ పాయింట్ గా మారుతుందని భావిస్తున్నారట కూటమి పెద్దలు. అపోజిషన్‌లో ఉన్నప్పటికీ అరాచకాలు, అడ్డగోలు మాటలు.. మాట్లాడుతున్నారని. .వైసీపీని ప్రజలు ఓడించిందే అందుకని..రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నారట కూటమి లీడర్లు.ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న స్కీమ్‌లు.. ఇప్పటికీ ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత ఉందన్న నమ్మకం..కూటమి ఐక్యతే తమను తిరిగి మళ్లీ మళ్లీ నిలబెడుతుందని నమ్ముతున్నారట కూటమి అగ్రనేతలు. మొన్నటి ఎన్నికలకు ఇప్పటికి కూటమికి మైలేజ్ పెరిగిందని..చంద్రబాబు పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని భరోసాగా ఉన్నారట. అందుకే వైసీపీ మళ్లీ రానే రాదన్న గట్టి నమ్మకంతో ఉన్నారట పవన్. పైగా మళ్లీ కూటమిగా వెళ్తామని చెప్పడం ద్వారా పబ్లిక్ మూడ్‌ను మరింతగా తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తున్నారని అంటున్నారు.

# లోకేష్ పై ప్రధాని పొగడ్తలు.. టీడీపీలో భయం

విజయవాడ, జూన్ 25, ఏపీలోతెలుగుదేశం పార్టీ కంటే సీనియర్ భారతీయ జనతా పార్టీ. తెలుగుదేశం పార్టీ ఎంట్రీ సమయంలోనే విశాఖ నగరపాలక సంస్థను బిజెపి గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీని ఢీ కొట్టాలంటే బిజెపి అవసరమని గుర్తించారు నందమూరి తారక రామారావు. అప్పటినుంచి ఇప్పటివరకు బిజెపితో అప్పుడప్పుడు తప్ప మైత్రి కొనసాగుతూనే ఉంది. అయితే ఏపీలో టిడిపి బలమైన శక్తిగా ఎదిగింది. కానీ బిజెపి పరిస్థితి మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. దీనికి కారణం చంద్రబాబు చతురత. చంద్రబాబు ఉన్నంతవరకు బిజెపి ఎంట్రీ అంత ఆషామాషీ కాదు. అదే బిజెపి పూర్తిస్థాయిలో ఎంట్రీ ఇస్తే టిడిపి మనుగడ కష్టం. అందుకే చంద్రబాబు చేతికి టీడీపీ పగ్గాలు వచ్చిన తర్వాత ఆయన ఒక వ్యూహాత్మకంగా వ్యవహరించారు. బిజెపిని నిలువరించారు. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా.. ఏపీలో మాత్రం బిజెపి బలపడేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. అది కూడా లోకేష్ ద్వారా వర్కౌట్ చేయాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది.గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రధాని మోదీ నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేకంగా సమావేశాల్లో లోకేష్ ప్రస్తావన తీసుకొస్తున్నారు. పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించి చర్చలు జరుపుతున్నారు. మొన్నటికి మొన్న యోగాంధ్రా వేడుకల్లో లోకేష్ ను ఆశీర్వదించారు. అయితే గతంలో చాలా రాజకీయ పార్టీలు, నేతల విషయంలో ప్రధాని మోదీ ఇలానే వ్యవహరించారు. చాలా చనువు తీసుకున్నారు. అటు తరువాత వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. బిజెపి నుంచి వారికి రాజకీయ ఇబ్బందులు ఎదురయ్యాయి. మహారాష్ట్రలో శివసేన ఠాక్రె ఫ్యామిలీకి, ఉత్తరప్రదేశ్లో బీఎస్పీ మాయావతి, కర్ణాటకలో జేడిఎస్ దేవే గౌడ, తమిళనాడులో అన్న డిఎంకె, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్, బీహార్లో నితీష్ కుమార్ వంటి వారిని ఇలానే దగ్గర తీసుకొని దెబ్బేశారు. ఇప్పుడు కూడా లోకేష్ విషయంలో అటువంటి పరిస్థితి ఉంటుందన్న టాక్ ప్రారంభం అయింది.చంద్రబాబు ఉన్నంతవరకు నో డౌట్. ఆయన విషయంలో బిజెపి క్రాష్ చేసే అవకాశం లేదు. ఆ చాన్స్ కూడా ఆయన ఇవ్వరు. ఎందుకంటే చంద్రబాబు గురించి బిజెపికి తెలుసు. అందుకే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా లోకేష్ తో సఖ్యతగా ఉన్నారు బిజెపి పెద్దలు. ఒకవేళ భవిష్యత్తులో బిజెపి గ్రాఫ్ తగ్గినా లోకేష్ సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ గ్రాఫ్ పెరిగినా ఏపీలో అదే లోకేష్ ద్వారా.. అధికార పంపకాలు చేయాలని చూస్తున్నారు. భవిష్యత్తులో లోకేష్ ని సీఎంగా చేయడానికి బిజెపి నుంచి అభ్యంతరం రాదు. కానీ అటు తరువాత మాత్రం పెద్ద ఎత్తున ఆ పార్టీ పావులు కదుపుతుంది. మహారాష్ట్ర ఎపిసోడ్లో అదే జరిగింది. త్వరలో లోకేష్ కు టిడిపి పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు భావిస్తున్నారు. టిడిపి మొత్తం లోకేష్ కంట్రోల్లోకి వెళ్తుంది.

# అఖండ గోదావరికి శ్రీకారం

రాజమండ్రి, జూన్ 25, అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.అఖండ గోదావరి ప్రాజెక్ట్ – ముఖ్యమైన వివరాలుశంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తారు.ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని ఏపీ సర్కార్ అంచనా వేస్తోంది.కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయి.ఈ నిధులతో చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మిస్తారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయి. వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.హేవలాక్ వంతెన ప్రాంతంలో ఒక్కో స్పాన్ క్రింద ఒక్కో థీమ్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. అందులో రాజమహేంద్రవరం చరిత్ర, ఏపీ చరిత్రను తెలిపే స్పాన్ ఉంటుందన్నారు.జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హోలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తారు.ఈ థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నారు.18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తారు.గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

# స్పోర్ట్స్ న్యూస్

## టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించిన ఐసీసీ..!

### కెరియర్‌లో అత్యుత్తమ ప్లేస్‌కి రిషబ్ పంత్..!



ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఇంగ్లండ్‌తో తొలి టెస్టుల్లో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలతో చెలరేగిన భారత స్టార్ వికెట్ కీపర్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా ఏడో ప్లేస్‌కు చేరుకున్నాడు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ సైతం టాప్-20లోకి ప్రవేశించాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో టీమ్ ఇండియా ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇంగ్లండ్ 82 ఓవర్లలోనే 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా.. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు చేసిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ నిలిచాడు. అంతకుముందు జింబాబ్వేకు చెందిన ఆండీ ఫ్లవర్ ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక వికెట్ కీపర్.లీడ్స్ టెస్ట్‌లో పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. అదే సమయంలో శుభ్‌మాన్ గిల్ ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 20కి చేరుకున్నాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గిల్ సెంచరీ చేశాడు. టాప్ 20 టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో భారతదేశం నుంచి ముగ్గురు బ్యాట్స్‌మెన్ మాత్రమే ఉన్నారు. పంత్, గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ నాలుగోస్థానంలో ఉన్నాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి సైతం సెంచరీ చేశాడు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు జరుగలేదు. హెడింగ్లీ టెస్ట్‌లో 14వసారి ఐదు వికెట్లు తీసిన తర్వాత భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 149 పరుగులు చేసి ఇంగ్లండ్ విజయంలో కీలకపాత్ర పోషించిన బెన్ డకెట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈక్రమంలో టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు.ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఓలీ పోప్ మూడు స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి, జామీ స్మిత్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్ సీనియర్ ప్లేయర్ జో రూట్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. హ్యారీ బ్రూక్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ మూడోస్థానంలో ఉన్నాడు. లీడ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బాల్, బ్యాట్‌తోనూ రాణించగా.. ఆల్‌రౌండర్ల జాబితాలో మూడుస్థానాలు మెరుగుపరుచుకొని ఐదోప్లేస్‌కు చేరాడు. టెస్ట్ ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ రవీంద్ర జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. శ్రీలంక-బంగ్లాదేశ్‌తో మధ్య తొలి టెస్ట్ డ్రాగా ముగియగా.. ఈ మ్యాచ్‌లో రాణించిన పలువురు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌నూలో మార్పులు జరిగాయి. గాలెలో టెస్టులో 163 పరుగులు చేసిన బంగ్లా ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోగా.. నజ్ముల్ హ్పస్సేన్ శాంటో ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసి 21 స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి చేరుకున్నాడు.

## బుమ్రా అంశంలో ప్లాన్ మార్చేది లేదు : గౌతం గంభీర్



లీడ్స్: ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇండియా ఓడిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ప్రధాన బౌలర్ బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఇంగ్లండ్‌తో ఆడే అయిదు టెస్టుల సిరీస్‌లో కేవలం మొదటి మూడు టెస్టులకు మాత్రమే బుమ్రాను ఎంపిక చేశారు. ప్రస్తుతం తొలి టెస్టు ఓడిన నేపథ్యంలో.. ఆ ప్లాన్‌ను ఎటువంటి మార్పు చేసేది లేదని ప్రధాన కోచ్ గౌతం గంభీర్ తెలిపారు. వాస్తవానికి హెడ్డింగ్‌లీ పిచ్‌పై బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ ఇంగ్లీష్ బ్యాటర్ల వికెట్లను తీయడంలో భారత్ విఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో 371 రన్స్ టార్గెట్‌ను ఇంగ్లండ్ చాలా సులువుగా ఛేజ్ చేసింది.వర్క్ లోడ్ మేనేజ్మెంట్ వల్ల బుమ్రాపై అధిక వత్తిడి పెంచలేమని గంభీర్ తెలిపాడు. తొలి మూడు టెస్టులకే అతన్ని ఎంపిక చేసినా.. మొదటి టెస్టు ఓటమితో.. ఇంకా నాలుగు మ్యాచ్‌లే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అంశంలో నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం లేదని గంభీర్ తెలిపారు. తమ ప్రణాళికల్లో ఎటువంటి మార్పు లేదని, అతనిపై వర్క్‌లోడ్ ఉందని, ఈ సిరీస్‌కు రాకముందే ఆ అంశంపై క్లారిటీ ఉందన్నారు. బర్మింగ్‌హామ్‌లో జూలై రెండో తేదీ నుంచి రెండో టెస్టు ప్రారంభంకానున్నది. అయితే ఏ రెండు టెస్టుల్లో బుమ్రా ఆడుతాడో ఇంకా స్పష్టంగా తెలియదు. తమ వద్ద అద్భుతమైన బౌటింగ్ బృందం ఉందని, దాంట్లో తనకు నమ్మకం ఉందని, నమ్మకంతోనే జట్టును ఎంపిక చేస్తామని, ఆశతో కాదన్నారు. లీడ్స్ టెస్టులో అయిదో రోజు ఓ దశలో గెలిచే స్థితిలో ఉన్నామని, మన బౌలర్లు రాణిస్తారని గంభీర్ పేర్కొన్నారు.

## ఆ దొంగేశాలు మానేయండి: సునీల్ గవాస్కర్



ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలవ్వడంపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఐదు సెంచరీలు బాదినా గెలవకపోవడం బాలేదన్నాడు. భారత జట్టు టెస్ట్ క్లాస్ ఆట ఆడలేదని, టెస్ట్ మ్యాచ్ ఆడే విధానం ఇది కాదని మండిపడ్డారు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఐదు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సునీల్ గవాస్కర్.. ఈ తొలి మ్యాచ్ ఓడినా.. పుంజుకునేందుకు ఇంకా అవకాశం ఉందన్నాడు. భారత ఆటగాళ్లు ఆప్షనల్ ప్రాక్టీస్ పేరిట దొంగేశాలు వేయవద్దని సూచించాడు. కఠోర సాధన చేయాలని సూచించాడు.'ఈ గెలుపు క్రెడిట్ ఇంగ్లండ్‌దే. ఎందుకంటే టీమిండియా బ్యాటర్లు ఐదు శతకాలు నమోదు చేసినా ఇంగ్లండ్ ఆటగాళ్లు.. విజయంపై నమ్మకం కోల్పోలేదు. ఆత్మవిశ్వాసంతో ఆడారు. అనుకున్న విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో గెలిచే అవకాశాలను భారత్ చేజార్చుకుంది. ఫీల్డింగ్‌లో క్యాచ్‌లు నేలపాలు చేయడం జట్టుకు నష్టం చేసింది. బౌలింగ్‌లోనూ కొన్ని పరుగులు ఎక్కువగా ఇచ్చారు. భారత జట్టు టెస్ట్ క్లాస్ ఆట ఆడలేదు.అయితే ఈ మ్యాచ్‌లో బౌలర్లను నిందించడానికి లేదు. ఎందుకంటే ఇది మంచి బ్యాటింగ్ పిచ్. అయినా బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ అతనికి మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. అయితే ఇది తొలి టెస్ట్ మాత్రమే. ఈ సిరీస్‌లో పుంజుకోవడానికి భారత జట్టుకు అవకాశం ఉంది. రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కావడానికి ఇంకా 8 రోజుల సమయం ఉంది. ఆటగాళ్లు ఓ రెండు రోజులు విశ్రాంతి తీసుకొని ప్రాక్టీస్ మొదలు పెట్టాలి. ఆటగాళ్లంతా ఆప్షనల్ ప్రాక్టీస్ అనే చట్రం నుంచి బయటకు రావాలి. దేశం తరఫున ఆడేందుకే ఇంగ్లండ్‌కు వచ్చారు. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన చేసేలా సాధన చేయాలి.'అని గవాస్కర్ సూచించాడు.

## 148 ఏళ్ల క్రికెట్ చరిత్రలోనే తొలి జట్టుగా భారత్..!

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. చెత్త ఫీల్డింగ్, లోయర్డార్డర్ వైఫల్యంతో గెలిచే మ్యాచ్‌ను చేజేతులా చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ శతకాలతో పాటు రిషభ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లో రెండు సెంచరీలు సాధించాడు. అయినా భారత్‌కు ఓటమి తప్పలేదు. అయితే ఈ ఓటమితో టీమిండియా ఓ చెత్త రికార్డ్‌ను తమ పేరిట లిఖించుకుంది. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్‌లోనే ఐదుగురు బ్యాటర్లు సెంచరీ చేసిన తర్వాత ఓడిన జట్టుగా భారత్ నిలిచింది.ఈ జాబితాలో భారత్ తర్వాత ఆస్ట్రేలియా ఉంది. 1928లో మెల్‌బోర్న్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్లు నాలుగు సెంచరీలు నమోదు చేసినా ఓటమిపాలైంది. టెస్ట్ క్రికెట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి అత్యధిక పరుగులు చేసిన తర్వాత ఓడిన నాలుగో జట్టుగా కూడా టీమిండియా అప్రతిష్టను మూటగట్టుకుంది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్ 839 పరుగులు చేసింది. గతంలో అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 759 పరుగులు చేసి కూడా ఓటమిపాలైంది. ఈ జాబితాలో 861(ఆస్ట్రేలియా-లీడ్స్) పరుగులతో ఇంగ్లండ్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత పాకిస్థాన్(847-ఇంగ్లండ్, రావల్పిండి), న్యూజిలాండ్(837-ఇంగ్లండ్, నాటింగ్‌హామ్) భారత్ కంటే ముందున్నాయి.టెస్ట్‌ల్లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు నమోదు చేసిన తర్వాత ఓటమి ఎదుర్కొన్న 12వ ఆటగాడిగా రిషభ్ పంత్ నిలిచాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(101), శుభ్‌మన్ గిల్(147), రిషభ్ పంత్(134) సెంచరీలతో రాణించారు. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 364 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(247 బంతుల్లో 18 ఫోర్లతో 137), రిషభ్ పంత్(140 బంతుల్లో15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118) సెంచరీలతో రాణించారు. దాంతో ఇంగ్లండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్ 82 ఓవర్లలో 5 వికెట్లకు 373 పరుగులు చేసి గెలుపొందింది.

## డ్యాన్స్ చేసిన జైస్వాల్.. 'అసలు బుద్ధుందా' అంటూ ట్రోల్స్



ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత జట్టు చాలా చోట్ల పొరపాట్లు చేసింది. బ్యాటింగ్‌లో టైయిలెండర్స్ పరుగులు చేయలేకపోవడం, బౌలింగ్‌లో ప్రత్యర్థుల వికెట్లు తీయడంలో ఇబ్బంది పడటం.. మరి ముఖ్యంగా క్యాచులు వదిలేయం వల్ల మ్యాచ్ చేజారిపోయింది. ఈ మ్యాచ్‌లో యశస్వీ జైస్వాల్ ఏకంగా ఏడు క్యాచ్‌లు జారవిడిచాడు. అందులో ప్రధానంగా బెన్ డక్కెట్ సెంచరీకి చేరువలో ఉన్న సమయంలో అతని క్యాచ్‌ను వదిలేశాడు. దీనిపై నెటిజన్లు అతన్ని ట్రోల్ చేస్తున్నారు.మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయానికి చేరువవుతున్న సమయంలో బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న జైస్వాల్ డ్యాన్ చేస్తూ కనిపించాడు. దీంతో నెటిజన్లు అతనిపై మండిపడుతున్నారు. 'నీకు అసలు బుద్ధుందా..? అన్ని క్యాచులు వదిలేసి.. ఇంగ్లండ్ విజయానికి పరోక్షంగా కారణమయ్యావు. అయినా బాధ లేకుండా డ్యాన్స్ చేస్తావా?' అని కొందరు కామెంట్ చేస్తుంటే.. 'విరాట్ కోహ్లీని కాపీ కొట్టాలని ట్రై చేస్తున్నావా? నువ్వు ఎప్పటికీ కింగ్ కాలేవు' అని మరికొందరు అంటున్నారు. ఇంకొందరు అభిమానులు మాత్రం జైస్వాల్‌కు మద్దతు ఇస్తున్నారు. ఒక యువ ఆటగాడిపై అంత ద్వేషం ఎందుకు అని అంటున్నారు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఆరు పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 364 పరుగులు చేసి ఇంగ్లండ్‌కు 371 పరుగుల లక్ష్యం ఇచ్చింది. ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో బెన్ డక్కెట్ (149) సెంచరీతో, క్రాలీ, రూట్‌లు అర్థశతకాలతో రాణించడంతో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో ఈ మ్యాచ్‌లో విజయం సాదించింది.

## టీమిండియా టెయిలెండర్స్ ఆట వల్లే మేం గెలిచాం: బెన్ స్టోక్స్



టీమిండియా టెయిలెండర్స్ విఫలమవ్వడంతోనే తాము గెలిచామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్ లో భాగంగా ఇంగ్లండ్ జట్టుతో జరుగిన తొలి టెస్టులో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ గెలుపుపై బెన్ స్టోక్స్ మాట్లాడుతూ.. 'టీమిండియా, ఇంగ్లాండ్ రెండు జట్లూ నాణ్యమైన క్రికెట్ ఆడాయి. హెడింగ్లీ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలించింది. మా బౌలర్లు భారత టెయిలెండర్స్‌ను కట్టడి చేయడం వల్లే మేం ఈ మ్యాచ్‌లో విజయం సాధించగలిగాం. భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మేం ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రయత్నించాం. పూర్తి ఓవర్లు బ్యాటింగ్ చేస్తే చాలు.. మేం గెలుస్తాం అనుకున్నాం' అని బెన్‌స్టోక్స్ పేర్కొన్నాడు.కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్ లో 471 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ జైస్వాల్, గిల్, పంత్ లు శతకాలతో రాణించారు. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లాండ్ జట్టు 465కు పరిమితమైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో పంత్, కెఎల్ రాహుల్ లు సెంచరీలతో చెలరేగడంతో భారత్ 364 పరుగులు చేసింది. అనంతరం 371 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని ఇంగ్లండ్ 82 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని దక్కించుకుది.

## హార్దిక్ పాండ్యాతో డేటింగ్.. ఎట్టకేలకు మౌనం వీడిన హీరోయిన్

న్యూఢిల్లీ: భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో డేటింగ్ పై ఎట్టకేలకు హీరోయిన్ ఈషా గుప్తా మౌనం వీడింది. పాండ్యాతో డేటింగ్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటి ఇచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈషా మాట్లాడుతూ.. హార్దిక్ తో రిలేషన్ షిప్ పై వస్తున్న పుకార్లను తోసిపుచ్చారు. "అవును, కొంతకాలం మేము మాట్లాడుకున్నాం. మేము డేటింగ్ చేశామని నేను అనుకోను. మేము రెండు నెలలుగా మాట్లాడుకున్నాం..వ్యక్తిగతంగా ఒకటి, రెండు సార్లు కలిశాం. కానీ, మేము డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసింది" అని వెల్లడించింది. ఇక, 2019లో కాఫీ విత్ కరణ్ షోలో హార్దిక్ పాండ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై కూడా ఈషా స్పందిస్తూ.. అది నన్ను ప్రభావితం చేయలేదని, ఎందుకంటే అప్పటికే తాము మాట్లాడటం మానేశామని చెప్పింది. ఈ విషయంపై తాను చెప్పడానికి ఇంకేమీ లేదని ఆమె పేర్కొంది. కాగా, ఈ వివాదం సమయంలో పాండ్యాను బహిరంగంగా విమర్శించిన కొద్దిమంది ప్రముఖులలో ఈషా గుప్తా కూడా ఉన్నారు.ఇదిలావుంటే.. ఈషా చివరిసారిగా ఓటీ ప్లేయర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'ఆశ్రమ్'లో బాబీ డియోల్, చందన్ రాయ్ సన్యాల్, అదితి సుధీర్ పోహంకర్ లతో కలిసి కీలక పాత్రల్లో కనిపించింది. తన నెక్స్ట్ ప్రాజెక్టు.. ధ్వని గౌతమ్ దర్శకత్వం వహించిన 'భాయ్ భాయ్'లో సోనియా రథీ, హితేన్ పటేల్ లతో కలిసి ప్రధాన పాత్రల్లో కనిపించనుంది రాజ్ 3 నటి.





# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలు అసలే తినొద్దు!



శరీరంలో మూత్రపిండాలు అత్యంత ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి, వ్యర్థపదార్థాలను మూత్ర రూపంలో బయటకు పంపిస్తూ ఉంటాయి. శరీరంలో ద్రవాల సమతుల్యతను, రక్తపోటును నియంత్రిస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తాయి. అటువంటి మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో మూత్రపిండాల వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. మూత్ర పిండాలను ప్రభావితం చేసే వాటిలో ఇవే డేంజర్ మూత్రపిండాల ఆరోగ్యం కోసం మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి. మన మూత్రపిండాలను ప్రభావితం చేసే వాటిలో, మూత్రపిండాలను పాడు చేసే ఆహారాలలో ఫాస్ట్ ఫుడ్స్ ఒకటి. మూత్రపిండ ఆరోగ్య నిపుణులు ఫాస్ట్ ఫుడ్స్ మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయని హెచ్చరిస్తున్నారు. బయట విపరీతంగా ఫాస్ట్ ఫుడ్స్ తినడం మూత్రపిండ సంబంధిత ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నదని చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు ఈ పెరుగుతున్న సమస్యను ఎదుర్కొనేందుకు ప్రజల అవగాహన మరియు ఆహార మార్పుల అవసరాన్ని నిపుణులు పదే పదే గుర్తు చేస్తున్నారు. మన శరీరంలో బయట తినే ఫాస్ట్ ఫుడ్స్ అనారోగ్యకరమైన కొవ్వులను, చక్కెరలను చేరుస్తాయని, ఇవి మూత్రపిండాల పనితీరుకు హాని చేస్తాయని చెబుతున్నారు. నూడిల్స్ ,ఎగ్ ఫ్రైడ్ రైస్, చికెన్ ఫ్రైడ్ రైస్, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్రాసెస్ చేసిన మీట్ వంటివి ఎక్కువ తినడం కిడ్నీల ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. నో బయట స్ట్రీట్ ఫుడ్స్ లో ఉపయోగించే ఆయిల్ కూడా మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేసి కిడ్నీల పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యం కోసం ఫాస్ట్ ఫుడ్స్ కు, ప్రాసెస్ చేసిన ఫుడ్స్ కు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి మరియు మధుమేహానికి దారితీయవచ్చు. ఇవి కిడ్నీ వ్యాధికి ప్రధాన కారణంగా మారింది. కిడ్నీల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త మూత్రపిండాల ఆరోగ్యం కోసం రోజువారి ఆహారంలో పండ్లు, కూరగాయలు మరియు చిరు ధాన్యాలను చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ద్వారా మూత్రపిండాలను పరిరక్షించుకోవచ్చు అని సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యం విషయంలో అసలే నిర్లక్ష్యం మంచిది కాదని అంటున్నారు.

# టాటూ ఉన్న వాళ్లు రక్తదానం చేయడం మంచిదేనా..




ప్రస్తుత కాలంలో చాలా మందికి పచ్చబొట్టు పిచ్చి బాగా పెరిగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఏవేవో టాటూలు వేయించుకుంటున్నారు. టాటూ.. స్టైల్‌గా బాగుంటుందని కొందరి ఫీలింగ్. కానీ, దీని వల్ల రక్తం రంగు మారుతుందని, వాటి వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని చాలా మంది అంటుంటారు. ఇదంతా పక్కన పెడితే టాటూ వేయించుకున్న వాళ్లు రక్తదానం చేయొచ్చా? అనే ప్రశ్న తలెత్తుతుంది. అవును అసలు పచ్చబొట్టు ఉంటే బ్లడ్ డొనేట్ చేయడం మంచిదేనా? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏం అంటున్నారో తెలుసు కుందా ం..టాటూ ఉన్నవారు రక్తదానం చేయడం సాధారణంగా మంచిదే, కానీ కొన్ని షరతులు వర్తిస్తాయి. టాటూ వేయించుకున్న తర్వాత మూడు నెలల పాటు రక్తదానం చేయకూడదు. ఎందుకంటే టాటూ వేయించుకునేటప్పుడు ఉపయోగించే సూదుల ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ల నుండి రోగులను రక్షించడం ముఖ్యం. మూడు నెలల తర్వాత, టాటూ వేయించుకున్న ప్రదేశం పూర్తిగా నయం అయితే, టాటూ వేయించుకున్న ప్రదేశం లైసెన్స్ పొందిన టాటూ స్టూడియోలో వేయబడితే మీరు రక్తదానం చేయవచ్చు.టాటూ వేయించుకునేటప్పుడు లైసెన్స్ పొందిన స్టూడియోలను ఉపయోగించడం, స్టెరైల్ సూదులు వాడటం చాలా ముఖ్యం. రక్తదానం చేయడానికి ఇతర సాధారణ అర్హత ప్రమాణాలు కూడా వర్తిస్తాయి. ఉదాహరణకు, మీరు అనారోగ్యంతో ఉంటే లేదా కొన్ని రకాల మందులు వాడుతుంటే, మీరు రక్తదానం చేయడానికి అర్హులు కాకపోవచ్చు. మీరు మీ సమీప రక్తదాన కేంద్రానికి లేదా ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో సంప్రదించి, మీ వ్యక్తిగత పరిస్థితికి రక్తదానం చేయడం సురక్షితమేనా అని నిర్ధారించుకోవడం మంచిది.

# బీపీ చెక్ చేసే వేళ ఇలా అస్సలు చేయద్దు - ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!




ర బీపీ- రక్తపోటు. ప్రస్తుత కాలంలో సర్వ సాధారణంగా మారుతున్న ఆరోగ్య సమస్య. బీపీ కారణంగా ఎన్నో ప్రాణాంతకైన ఇబ్బందులు ఉన్నాయి. బీపీ ఎప్పుడూ నియంత్రణలో ఉండటం అవసరం. బీపీ పెరిగినా.. ఉండాల్సిన దాని కంటే తగ్గినా ముప్పు తప్పదు. చాలామందికైతే బీపీ ఉందన్న విషయం కూడా తెలీదు. ప్రతి ఒక్కరూ తరచుగా బీపీ చెక్ చేయించుకోవడం మంచిది. అయితే, బీపీ చెక్ చేసే వేళ జరిగే పొరపాట్లు అసలు సమస్య గుర్తించకుండా నష్టం చేస్తాయి. దీంతో, బీపీ చెక్ చేసే వేళ.. ఖచ్చితంగా కొన్ని జాగ్రత్తలు అవసరం. రక్తపోటు పరీక్ష చేయించుకోవటమే కాదు.. పరీక్ష చేసే సమయంలో కొన్ని పొరపాట్లు అస్సలు చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హై బీపీ విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. లేదంటే అది గుండెపోటు, పక్షవాతం లాంటి సమస్యలకు దారితీస్తుంది. బీపీ పరీక్ష ఎంత ముఖ్యమో... బీపీ రికార్డు చేసే సమయం అంతే ముఖ్యం. ప్రధానంగా.. వ్యాయామం, ఒత్తిడి, తీసుకునే ఆహారం, నీళ్లు తాగే విధానం శరీరంలో బీపీ హెచ్చు తగ్గులకు కారణం అవుతుంది. దీంతో, తోచిన సమయంలో కాకుండా వైద్యులు సూచించిన సమయం లోనే బీపీ చెక్ చేయించుకోవాలి. తొలి రక్తపోటు (బీపీ) రీడింగ్‌కు పొద్దున నిద్ర లేచిన అర్ధగంట తర్వాత సమయం సరైనదిగా పరిశోధనలు తేల్చాయి. అయితే, ఏమీ తినకూడదు. కాఫీ లాంటి ద్రవ పదార్థాలు తాగకూడదు. అదే విధంగా రోజులో రెండోసారి బీపీ రీడింగ్ తీసుకోవడానికి నిద్రకు ముందు అనువైన సమయం గా నిర్ధారించారు. కాకపోతే రాత్రి భోజనం చేసిన రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది రోజులో మీ బీపీ ఎలా మారిందో తెలుసుకోవడానికి. మీ గుండె, రక్త నాళాల ఆరోగ్యం ఎలా ఉందో క్లారిటీ రావటానికి ఉపకరిస్తుంది. ఇక, బీపీ మిషన్లు రకరకాలు మోడల్స్ లో అందుబాటులోకి రావటంతో ఇంటి వద్దే రీడింగ్ తీసే వారి సంఖ్య పెరిగింది. దీంతో.. ఇంటి వద్ద ఉదయం.. సాయంత్రం వేళ రెండు సార్లు బీపీ నమోదు చేస్తే ఖచ్చితత్వం వస్తుంది. ఒకేసారి రెండు రీడింగులు తీసుకోవాలనుకుంటే మొదటి దాని తర్వాత మూడు నిమిషాలు గ్యాప్ ఇవ్వాలి. ఆ తర్వాత రెండిటినీ నమోదు చేసుకోవాలి. రెండిటి మధ్య తేడా ఎక్కువగా ఉంటే మూడోది అవసరమవుతుంది. ఆ తర్వాత మూడిటి సగటు లెక్కించాలి. బీపీ మిషన్ ఒకేదానిని వాడాలి. శరీరం ఒకే భంగిమలో ఈ రీడింగ్ నమోదు చేయాలి. అయితే, బీపీ ఉన్న వారు రోజు మాత్ర వైద్యుల సూచన మేరకు వినియోగం తప్పని సరి. బీపీ విషయంలో ఏ మాత్రం సొంత వైద్యం.. నిర్లక్ష్యం సరికాదు.

# బద్ధకానికి కారణమయ్యే ఆహారాలు ఇవే..



మన చుట్టూ ఉన్న వాళ్లలో కొంత మంది చాలా బద్ధకంగా ఉంటుంటారు. ఎలాంటి పని చేయాలన్నా ఉత్సాహం లేకపోవడం, ఏ పనిలోనూ ఫోకస్ పెట్టలేకపోవడం, శారీరకంగా అలసిపోయినట్లుగా కనిపిస్తుంటారు. అయితే ఈ బద్ధకానికి కారణం జీవనశైలి అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అవును, మన అలవాట్లు, మనం తినే ఆహారం.. బద్ధకాన్ని ప్రేరేపిస్తుందట. మనం రోజూ తినే కొన్ని ఆహారాలు శరీరంలో ఉత్సాహాన్ని తగ్గించడంతో పాటు, బద్ధకాన్ని పెంచేలా పనిచేస్తాయట. మరి అవేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం..బేకరీ ఐటమ్స్..బేకరీ ఐటమ్స్ బ్రెడ్, కేక్, పఫ్ వంటివి వ్యక్తులను బద్ధకస్తులుగా మార్చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బేకరీ పదార్థాల్లో అధికంగా ఉండే రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు, షుగర్ శరీరానికి తాత్కాలికమైన శక్తిని ఇస్తాయిగానీ, కాసేపటికే అలిసిపోయిన భావనను కలిగిస్తాయి. ఈ పదార్థాలు మెదడుపై ప్రభావం చూపి బద్ధకాన్ని పెంచుతాయి.అధిక కెఫిన్ తీసుకోవడం..కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ తాగితే రిలాక్స్, రిఫ్రెష్ అనిపిస్తుంది. అయితే, ఎక్కువగా తీసుకుంటే మాత్రం నిద్రలేమి సమస్య, మెటబాలిజం మందగించటం వంటి సమస్యలు వస్తాయి. చివరికి శారీరక అలసటకు దారి తీస్తాయి.చెర్రీస్..చెర్రీస్‌లో మెలటోనిన్ పదార్థం ఉంటుంది. ఇది నిద్రకు కారణమయ్యే హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది. దీనిని సాయంకాలం, రాత్రి తినడం వల్ల ప్రయోజనం ఉన్నప్పటికీ.. పని చేసే సమయంలో తింటే మాత్రం నిద్రగా, బద్ధకంగా ఫీలవుతారు. అందుకే.. వీటిని సాయంత్రం తర్వాత తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.ప్రాసెస్డ్ ఫుడ్స్..పాస్తా, పిజ్జా లాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ జీర్ణక్రియను మందగించేందుకు కారణమవుతాయి. వీటిని అధికంగా తినడం వల్ల పనిచేయాలన్న ఉత్సాహం తగ్గుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ప్రాసెస్ చేసిన ఆహారాలు క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, హృదయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి.వేయించిన పదార్థాలు..నూనెలో బాగా వేయించిన ఆహార పదార్థాలు శరీరాన్ని తక్కువ ఎనర్జీకి పరిమితం చేస్తాయి. ఫ్రైడ్ ఫుడ్స్ తిన్న వెంటనే నిద్ర మత్తుగా అనిపిస్తుంటుంది. బద్ధకాన్ని పెంచుతుంది.బద్ధకాన్ని తగ్గించాలంటే?తాజా పండ్లు, కూరగాయలు తీసుకోండి.శరీరానికి తేలికగా ఉండే ఆహారం, ప్రొటీన్లు తీసుకోండి.పుష్కలంగా నీరు తాగండి. రోజూ 15-30 నిమిషాల వ్యాయామం చేయండి.

# మిలమిల మెరిసే తెల్లటి దంతాల కోసం బేకింగ్ సోడా వాడవచ్చా..



ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం తదితర కారణాల వల్ల ప్రజలు తరచుగా దంత సమస్యలతో బాధపడుతుంటారు. అందులో దంతాల పసుపురంగులో ఉండటం ఒకటి. ఇలాంటి సమస్య ఉన్నప్పుడు నలుగురిలో హాయిగా చిరునవ్వు నవ్వేందుకు సంశయిస్తుంటారు. బ్లీచింగ్ వంటి చికిత్సలు తీసుకున్నా కొన్నిసార్లు సమస్య తిరగబెడుతూ ఉంటుంది. కొంతమందేమో ప్రతిసారీ వైద్యుడి దగ్గరకు వెళ్లి జేబుకు చిల్లు పెట్టుకోవడం ఎందుకని భావిస్తుంటారు. అందుకని మెరిసే దంతాల కోసం తెలిసిన చిట్కాలన్నీ ఫాలో అవుతుంటారు. ఈ మధ్య బేకింగ్ సోడాతో తెల్లటి దంతాలు ఖాయమంటూ కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు నెట్టింట్లో సలహాలు ఇస్తున్నారు. ఇంతకీ, ఈ చిట్కా నిజంగా మన దంతాలను మెరిపిస్తుందా?బేకింగ్ సోడా (సోడియం బైకార్బోనేట్) అనేది తెల్లటి పొడి. దీనిని సాధారణంగా వంట కోసం, శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు. నిజానికి వంటసోడా మన దంతాలపై ఉన్న పేరుకుపోయిన పాచిని శుభ్రం చేసేందుకు సమర్థంగా పనిచేస్తుంది. దంతాల శుభ్రత కోసం ఈ చిట్కా ఉపయోగించడంలో తప్పులేదు. కానీ, దీనిని చాలా పరిమిత పరిమాణంలో ఉపయోగించాలి. నెలకు ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే. ప్రతిరోజూ దీన్ని వాడటం చాలా హానికరం.బేకింగ్ సోడా దంతాలకు ఎందుకు హానికరం?బేకింగ్ సోడాతో నిరంతరం దంతాలను శుభ్రం చేసుకోవడం వల్ల చిగుళ్ల సున్నితమైన చర్మం దెబ్బతింటుందని డాక్టర్లు అంటున్నారు. చిగుళ్ళు బలహీనంగా మారడం వల్ల చిగుళ్ళు వాటి స్థానం నుండి కదలడం ప్రారంభిస్తాయి. దీనివల్ల దంతాలు విరిగిపోయే ప్రమాదం ఉంది. అదీగాక వంటసోడా దంతాలపై ఉండే ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది బేకింగ్ సోడా కారణంగా అరిగిపోయే ప్రమాదముంది. ఇలా జరిగితే గనక వేడి లేదా చల్లని ఆహారం తిన్నప్పుడు దంతాలు జివ్వుమంటాయి. నొప్పి సహా అనేక ఇతర సమస్యలు రావచ్చు.నోటి pH స్థాయి క్షీణించడం బేకింగ్ సోడా ఒక ఆమ్ల పదార్థం. దీనిని రోజూ లేదా తరచూ వాడటం వల్ల నోటి సహజ ఆమ్ల-క్షార సమతుల్యత దెబ్బతింటుంది. pH స్థాయిలో తేడాలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు కారణమవుతాయి.సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఏమిటి?దంతవైద్యుడి సలహా ప్రకారమే టూత్‌పేస్ట్ ఎంచుకోండి.సంవత్సరానికి ఒకసారి ప్రొఫెషనల్ క్లీనింగ్ చేయించుకోండి.వేప, అకాసియా టూత్ బ్రష్ లేదా ఆయుర్వేద పేస్ట్ కూడా ఎంపిక చేసుకోవచ్చు.

# అన్నం వండడానికి ముందు బియ్యం కడగడం మంచిదేనా..



అన్నం వండడానికి ముందు బియ్యం కడుగుతారు. అయితే, అసలు బియ్యాన్ని ఎందుకు కడగాలి? దీని వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమైనా ఉందా? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మనం తినే అన్నం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది శక్తికి మంచి మూలం. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో ఉంటాయి. అన్నం గంజి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సాధారణంగా , అన్నం వండడానికి ముందు బియ్యాన్ని రెండు మూడు స్లారు కడుగుతారు. అయితే, అసలు బియ్యాన్ని ఎందుకు కడుగుతారు? దీని వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమైనా ఉందా? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..మనం బియ్యంలో నీళ్లు పోసి బియ్యాన్ని ఒకటికి రెండు మూడు సార్లు బాగా కడుగుతూ ఉంటాము. మీరు కూడా మీ ఇంట్లో బియ్యాన్ని కడుగుతూ ఉంటారా.. అయితే, కచ్చితంగా మీరు ఈ ముఖ్య విషయాలను తెలుసుకోవాలి. అయితే, ఇలా బియ్యాన్ని కడగడం వెనక ఒక సైంటిఫిక్ రీజన్ ఉందని పరిశోధనలు చెబుతున్నాయి.అన్నం వండడానికి ముందు బియ్యాన్ని ఒకటికి రెండుసార్లు కడగాలి. ఎందుకంటే, బియ్యం మీద దుమ్ము ధూళి ఎక్కువగా ఉంటుంది. అలానే, బియ్యం మీద లోహపు పొడి కూడా ఉంటుందని, ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా బియ్యాన్ని కడిగితే 90% వ్యర్థ పదార్థాలు తొలగిపోతాయని అంటున్నారు. కాబట్టి, కచ్చితంగా ఈ వ్యర్థ పదార్థాలను తొలగించడానికి అన్నం వండే ముందు బియ్యాన్ని కడగాలి. అయితే, బియ్యం కడగడం వలన రాగి ఐరన్ జింక్ వంటి పోషకాలు కూడా పోతాయి కాబట్టి.. బియ్యాన్ని.. మరీ ఎక్కువ సార్లు కడగడం మంచిది కాదు. కేవలం 1-2 సార్లు కడగడం ఆరోగ్యానికి మంచిది. అంతకుమించి కడిగితే అన్నం తిన్న ఆరోగ్య ప్రయోజనాలు ఉండవు.



# సినిమా







# జూలై 11న విడుదల కానున్న వర్జిన్ బాయ్స్ చిత్రం నుండి దం దిగ దం సాంగ్ లాంచ్

రాజ్ గురు బ్యానర్ పై రాజా దారపునేని నిర్మాతగా దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జూన్ 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. నేడు ఈ చిత్రం నుండి విడుదలైన దం దిగా దం పాటకు ప్రణవ్ చాగంటి లిరిక్స్ అందించగా యాసిర్ నిసర్ తన స్వరాన్ని అందించారు. మార్తాండ్ కె వెంకటేష్ చిత్రానికి ఎడిటింగ్ పనిచేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ చిత్ర పాటలు మార్కెట్లోకి విడుదలయ్యాయి. ఈ సందర్భంగా వర్జిన్ చిత్ర నిర్మాత రాజా దారపనేని మాట్లాడుతూ… "సాంగ్ లాంచ్ ఈవెంట్ కి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. ఇప్పటికే వర్జిన్ బాయ్స్ చిత్రం నుండి టీజర్ ఇంకా ఒక పాటకు మంచి స్పందన లభించింది. సినిమా యూత్ ఫుల్ గా ఉండబోతుంది. ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని ఎన్నో ప్రశంసలతో కొనియాడారు. ఆడవారు కూడా చిత్రాన్ని ప్రశంసించడం ప్రత్యేకంగా కనిపించింది. చిత్రంలో ఎంటర్టైన్మెంట్ తో పాటు మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. చిత్రానికి సెన్సార్ నుండి ఏ సర్టిఫికెట్ వచ్చింది. చిత్రాన్ని నైజంలో ఏషియన్ సునీల్ గారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది" అన్నారు. నటి జెన్నీఫర్ ఇమాన్యుల్ మాట్లాడుతూ… "అందరికి నమస్కారం. మీడియా వారిని మరోసారి కలవడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చినందుకు చిత్ర బంధం అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ చిత్రంలో నటించిన వారితో పనిచేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. జెడి మాస్టర్ తో కలిసి పనిచేయడం ప్రత్యేకంగా కనిపించింది" అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ… "అందరికి నమస్కారం. నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన బాలు గారికి, మిత్ర గారికి, రాజా గారికి ధన్యవాదాలు. ఈ సినిమా పూర్తిగా యూత్ కు ఎంటర్టైన్మెంట్ కోసం చేసింది. ఈ చిత్రంలో ఏది మంచిది ఏది కానిది అనేది ఎన్నో విషయాలు చెప్పాము. ఈ సినిమా చూస్తే పూర్తిగా ఎంటర్టైన్ అవుతారు. జూలై 11వ తేదీన తప్పకుండా థియేటర్లో ఈ చిత్రంని చూడండి" అన్నారు. చిత్ర దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ… "సాంగ్ లాంచ్ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా









ధన్యవాదాలు. ఈ చిత్రం ఒక మంచి లవ్ స్టోరీ తో యూత్ ఫుల్ గా ఉండబోతుంది. సినిమా చూసినంతసేపు మీ కాలేజీ రోజు గుర్తొస్తాయి. ఈ చిత్రం కోసం నిర్మాత రాజా గారు అలాగే నటీనటులు అందరితో పని చేయడం నాకు ఎంత సంతోషకరంగా కనిపించింది. మీరందరితో కలిసి పనిచేసి మంచి సినిమాను ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నాను. నేడు విడుదలైన పాట ప్రేక్షకులందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్రానికి మంచి సంగీతాన్ని అందించిన స్మరణ్ సాయికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. చిత్రంలో మంచి బిజీఎం తో పాటు మొత్తం ఆరు పాటలు ఉంటాయి. అలాగే చిత్రం కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి మరోసారి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు. నటుడు గీతానంద్ మాట్లాడుతూ… "నేను ఇంతకుముందు చేసిన రథం సినిమాకు కూడా ఇదే నిర్మాత రాజా గారు నిర్మించారు. గత సంవత్సరం గేమ్ ఆన్ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఇప్పుడు వర్జిన్ బాయ్స్ చిత్రం ద్వారా మరోసారి మీ ముందుకు రాబోతున్నాను. విడుదలైన ఈ దం దిగ దం పాటలు ఎంతటి పార్టీ మూడ్ ఉందో సినిమా అంతా కూడా అలాగే ఉంటుంది. సినిమా చూసి ఎంతో మంచి అనుభూతిని పొందుతారు. యూత్ ఈ చిత్రాన్ని ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు" అన్నారు. నటి మిత్ర శర్మ మాట్లాడుతూ… "అందరికి నమస్కారం. ముందుగా ఈ సాంగ్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. వర్జిన్ బాయ్స్ చిత్రం ద్వారా నేను పూర్తిగా నటిగా తృప్తి చెందాను. ఈ చిత్రంలో పనిచేసిన ప్రతి ఒక్కరితోను నేను ఎంతో కలిసిమెలిసి పనిచేశాను. దయానంద్ ఓ మంచి సోదరుడిలా నా వెంట ఉంటూ దర్శకత్వాన్ని వహించారు. జెడి గారు ఎంత మంచి కొరియోగ్రఫీ అందించారు. చిత్రంలో ముఖ్యంగా డ్యూటీ క్యారెక్టర్ ఎంతో ప్రత్యేకమైనది. ఆ క్యారెక్టర్ కోసం ఎవరు బాగా చేస్తారో అనుకుంటున్నాప్పుడు మాకు శ్రీహాన్ వచ్చారు. ఆయన ఆ క్యారెక్టర్ ను ఎంతో బాగా చేశారు. ఈ చిత్రాన్ని నేడు ఇక్కడ వరకు తీసుకువచ్చే ప్రయాణంలో ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. అలాగే మమ్మల్ని నమ్మి మాకు ఈ అవకాశం ఇచ్చిన రాజా గారికి ధన్యవాదాలు. ఈ సాంగ్ షూటింగ్ కూడా ఎంతో బాగా ఎంజాయ్ చేసాము. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాము" అంటూ ముగించారు. ఆర్టిస్టులు : గీతానంద్, మిత్రా శర్మ, శ్రీహన్, రోనీత్, జెన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్, బబ్లు, అభిలాష్డైరెక్టర్: దయానంద్ప్రొడ్యూసర్ : రాజా దరపునేనిబ్యానర్ : రాజ్ గురు ఫిలిమ్స్మ్యూజిక్ డైరెక్టర్: స్మరణ్ సాయిఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్డీఓపి : వెంకట ప్రసాద్లిరిక్స్– పూర్ణ చారి సింగర్ – ఆదిత్య ఆర్ కెపిఆర్ఓ : మధు విఆర్డిజిటల్ – డిజిటల్ దుకాణం


## హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్



తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

## ఆ హీరోయిన్ వరుస ఆఫర్లతో ఎక్కడా తగ్గట్లేదుగా

సినీ ఇండస్ట్రీలో ఎవరికెప్పుడు అదృష్టం కలిసొస్తుందో ఎవరూ చెప్పలేం. అందుకే ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారని. ఒక వారం ఒకరు విన్నర్ అయి స్టార్ గా నిలిస్తే, ఇంకోవారం ఇంకొకరు స్టార్ అవుతారు. ఎవరెప్పుడు, ఎలా స్టార్లుగా మారతారనేది ఎవరూ ఊహించలేం. అలా ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఆ సినిమాలో నటించిన మమిత బైజు. ప్రేమలు సినిమా తర్వాత మమిత క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆ సినిమా కంటే ముందు మమిత మలయాళంలో పలు సినిమాలు చేసినప్పటికీ వాటన్నింటితో రాని క్రేజ్ ప్రేమలు సినిమాతో వచ్చింది. కేవలం మలయాళంలో కాకుండా ఆ సినిమా రిలీజైన ప్రతీ భాషలోనూ అమ్మడికి ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అందులో భాగంగానే మమితకు ఆఫర్లు క్యూ కడుతున్నాయి.అమ్మడు కూడా క్రేజ్ ఉన్నప్పుడే వరుస పెట్టి సినిమాలు చేయాలనే ఉద్దేశంతో తనకు వచ్చిన ఆఫర్లలో ది బెస్ట్ సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్లో ముందుకు



దూసుకెళ్తుంది. ప్రేమలు సినిమా మమిత కెరీర్ ను ఎంతగా మార్చిందంటే ఆ సినిమా తర్వాత ఏకంగా తనకు సూర్య, విజయ్ లాంటి హీరోలతో నటించే ఛాన్సులు తెచ్చి పెట్టేంత. విజయ్ నటిస్తున్న ఆఖరి సినిమా జన నాయగన్ లో మమిత కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తోన్న సూర్య46లో ఏకంగా సూర్య సరసన నటిస్తోంది. వీటితో పాటూ ప్రదీప్ రంగనాథన్ తో కలిసి డ్యూడ్ సినిమా చేస్తోంది. ఆల్రెడీ చేస్తున్న ఇరండు వానం రిలీజ్ కు రెడీ అయింది. ఇక రీసెంట్ గా ప్రేమలు సినిమాలో అమూల్ డెవిస్ పాత్రలో కనిపించిన సంగీత్ ప్రతాప్ తో కలిసి ఓ సినిమా చేయడానికి మమిత గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మమిత. ఈ సినిమా పూర్తి స్థాయి ప్రేమ కథా చిత్రంగా

## ఆగస్టులో వెంకటేష్ ముహూర్తం పెట్టేసారా?



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. గురూజీతో ప్రాజెక్ట్ విష యంలో కొన్ని సందేహాలు కూడా వ్యక్తమవ్వడంతో ఉంటుందా? ఉండదా? అన్న దానిపై క్లారిటీ లోపిం చింది. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందుతోంది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం కూడా పెట్టేసినట్లు వినిపిస్తుంది. ఆగస్టులో సినిమాను గ్రాండ్ గా లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా హీరోయిన్ ఎంపికపై టీమ్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కొంత మంది బాలీవుడ్ భామల పేర్లు పరిశీలిస్తున్నారుట. వాళ్లతో పాటు సౌత్ బ్యూటీలు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ నటించిన సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పనిచేసిన సంగతి తెలిసిందే. 'మల్లీ శ్వరీ', 'నువ్వు నాకు నచ్చావ్' సినిమాలకు గురూజీ రైటర్ గా పనిచేసారు. ఇప్పుడు ఏకంగా డైరెక్టర్ గా వెంకీని డైరెక్ట్ చేయడంతో? అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇద్దరి కాంబినేష్ లో మంచి ఫ్యామిలీ కమ్ కామెడీ ఎంటర్ టైనర్ అయితే బాగుంటుందని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. గతలో ఇదే జానర్ వర్కౌట్ అయింది. ఈ నేపథ్యంలో కొత కథతోనో… యాక్షన్ కంటెంట్ తోనే అద్భుతాలు చేయడం కంటే ఇద్దరికీ కలిసొచ్చిన పాయింట్ నే కథా వవుస్తుగా తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. అందుకు అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వెంకీతో గురూజీ నేల విడిచి సాము చేసే అవకాశాలు చాలా తక్కువే. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వెంకటేష్ మార్కెట్ కూడా భారీగా పెరిగింది. ఆ సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా అనూహ్య వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**